**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21-05-2018.**

## సత్యన్నారయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా మిత్ర ఆధ్వర్యంలో బుర్ర కథలు

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు నివారించుటకు విజయవాడ పోలీస్శాఖ, విజయవాడలోని వివిధ పోలీస్ స్టేసన్ పరిధిలోని మహిళా మిత్ర ఆద్వర్యంలో బుర్రకథలద్వారా మహిళలకు సంభందించిన చట్టాలు మరియు ప్రభుత్వం వారికి రక్షణకి చేసిన ఎన్నో కార్యక్రమాలను మహిళామిత్ర వారికి ఏవిధంగా సహాయపడుతుంది అని బుర్రకథల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

ది.21.5.2018వ తేది విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్స్టేషన్ పరిధిలోని పెజ్జోన్పేటలో మహిళామిత్ర ఆద్వర్యంలో మహిళలపై జరుగుతున్న దాడులను రూపుమాపేందుకు ప్రజలలోకి వెళ్ళి వివిధ రకాల బుర్రకథల రూపంలో ప్రజలకు తెలియజేయడమైనది. దీని వలన పిల్లలు మరియు పెద్దలు మహిళలతో ఎలా మెలగాలి, వారిని ఏవిదంగా గౌరవించాలి, వారికి గల సమస్యలను గురించి మరియు ప్రేమా ఆప్యాయతలు గురించి బుర్రకథల రూపంలో పెజ్జోన్పేట ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రంలో సత్యన్నారాయణపురం ఇన్స్పెక్టర్ శ్రీ కనకారావు గారు, మహిళామిత్ర సభ్యులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--××--